కోవిడ్-19 పరీక్ష

# వాస్తవాలు తెలుసుకోండి.

## కోవిడ్-19 పరీక్ష సముదాయాన్ని రక్షిస్తుంది

మీరు వ్యాక్సిన్ తీసుకున్నప్పటికీ, మీకు కోవిడ్-19 సంక్రమించగలదు మరియు అది మీకు తెలియకపోవచ్చు, ఎందుకంటే మీకు అస్సలు అనారోగ్యంగా అనిపించదు. మీ పరీక్ష చేయించుకున్నప్పుడు మీరు ప్రేమించేవారిని, మీ సముదాయాన్ని మరియు మిమ్మల్ని మీరు రక్షించుకుంటారు.

వ్యాక్సిన్ తీసుకున్నామా లేదా అనేదానితో సంబంధం లేకుండా, అనారోగ్యంగా అనిపిస్తుందా లేదా అనేదానితో సంబంధం లేకుండా ప్రజలు పరీక్ష చేయించుకుంటున్నారు, ఎందుకంటే అది మన సముదాయాలను సురక్షితం చేస్తుంది. పెద్దలు, పిల్లలు మరియు శిశువులు ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకోవచ్చు.





## ఎప్పుడు పరీక్ష చేయించుకోవాలి

- మీకు లక్షణాలు ఉంటే
- పరీక్షలో పాజిటివ్ వచ్చిన ఏవరైనా వ్యక్తికి సన్నిహితంగా మీరు వెళ్లి ఉంటే
- మీరు ప్రయాణం చేయడానికి ముందు మరియు తర్వాత
- అనేకమందితో ఇంటి లోపల మీరు గుమిగూడటానికి ముందు మరియు తర్వాత
- మీ స్కూలు లేదా ఉద్యోగం కారణంగా మీకు అవసరమైతే

## లక్షణాలు

- జ్వరం
- దగ్గు
- ఊపిరి అందకపోవడం
- బడలిక (అలసట)
- గొంతు నొప్పి
- కారుతున్న లేక దిబ్బడవేసిన ముక్కు
- కండరాల నొప్పి లేదా శరీర నొప్పులు
- తలనొప్పి
- వాంతి లేదా నీళ్ల విరోచనం
- రుచి లేదా వాసన కోల్పోవడం

**కోవిడ్-19, ఇన్ఫ్లుయెంజా (ఫ్లూ) మరియు సాధారణ జలుబు లక్షణాలు అన్నీ ఒకేలా ఉంటాయి కాబట్టి, మీకు కోవిడ్ ఉందా అని తెలుసుకోవడానికి ఉన్న ఏకైక మార్గం పరీక్ష చేయించుకోవడమే.**

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

24 May 2022

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus

## ఎక్కడ పరీక్ష చేయించుకోవాలి

### అనేక ప్రదేశాలు పరీక్షలను అందిస్తాయి

మీరు డాక్టరు కార్యాలయం, సముదాయ పరీక్షా కేంద్రం, పని, స్కూలు లేదా ఫార్మసీలో పరీక్ష చేయించుకోవచ్చు. అనేక ఫార్మసీలు మీరు ఇంటివద్దనే చేసుకునే పరీక్షలను కూడా అందిస్తాయి.

### పరీక్ష గోపనీయం

మీ వలస స్థితి లేదా మీకు వైద్య బీమా లేదా ID ఉందా అనేదానితో సంబంధం లేకుండా మీరు గోపనీయమైన పరీక్ష చేయించుకోవచ్చు.

## పరీక్ష త్వరితం మరియు సురక్షితం



### పరీక్షించడానికి అనేక మార్గాలు ఉన్నాయి

మీరు లేదా ఒక ఆరోగ్యసంరక్షణ వృత్తినిపుణులు మీ ముక్కు, గొంతు లేదా లాలాజలం నుండి నమూనా తీసుకోవచ్చు.

కొన్ని పరీక్షలకు డబ్బు ఖర్చు అవుతుంది మరియు మిగతావి ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. మరింత సమాచారం కోసం మీ ఆరోగ్య విభాగాన్ని సంప్రదించండి.

### ఫలితాల కోసం మీరు వేచి ఉన్నప్పుడు

కొన్ని పరీక్షలు మీకు ఫలితాలను వెంటనే అందిస్తాయి మరియు ఇతర పరీక్షలు ఒకటి లేక ఎక్కువ దినాలు తీసుకోవచ్చు.

మీకు అనారోగ్యంగా అనిపిస్తే ఇంట్లో ఉండటం, మాస్క్ ధరించడం మరియు సామాజిక దూరాన్ని పాటించడం ద్వారా మీరు ఇతరులను రక్షించండి.

### మీకు పరీక్షలో పాజిటివ్ వస్తే

మీకు పరీక్షలో పాజిటివ్ వస్తే లేదా మీకు అనారోగ్యంగా అనిపించిన ఎప్పుడైనా, మీరు మీ సముదాయాన్ని రక్షించడానికి మీరు చేయగల అత్యంత ముఖ్యమైన పనులలో ఒకటి, పని, స్కూలు లేదా సామాజిక కార్యకలాపాలకు దూరంగా ఇంట్లో ఉండటం.

విశ్రాంతి తీసుకుంటూ, పుష్కలంగా నీరు తాగుతూ మరియు మీ లక్షణాలు అధ్వాన్నంగా మారితే డాక్టరును సంప్రదిస్తూ మీపట్ల మీరు జాగ్రత్త తీసుకోండి.

మీరు ఇప్పటికే వ్యాక్సిన్ తీసుకోకపోతే లేదా మీ బూస్టర్ తీసుకోకపోతే, మీరు కోలుకున్న తర్వాత మీరు ఒక వ్యాక్సిన్ మోతాదు తీసుకోవచ్చు. మీరు వ్యాక్సిన్ ఎప్పుడు తీసుకోవచ్చు అనేదాన్ని గురించి మీ డాక్టరును అడగండి.

### మీకు పరీక్షలో నెగెటివ్ వస్తే

మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం మరియు మీకు అనారోగ్యంగా అనిపించినప్పుడు ఇంట్లో ఉండటం ద్వారా మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

మీ లక్షణాలు తగ్గిపోకపోతే లేదా మీ సముదాయాన్ని రక్షించడం కొనసాగించేలా సునిశ్చితం చేయడానికి అవసరమైనంత తరచుగా మళ్లీ పరీక్ష చేయించుకోండి.

మీరు ఇప్పటికే వ్యాక్సిన్ తీసుకోకపోతే, వెంటనే మీ వ్యాక్సిన్ తీసుకోండి. మీరు వ్యాక్సిన్ తీసుకుని ఉంటే, మిమ్మల్ని మీరు మరియు ఇతరులను రక్షించడానికి బూస్టర్ తీసుకోండి.



**మిమ్మల్ని మీరు రక్షించుకోండి. మీ సముదాయాన్ని రక్షించండి. వ్యాక్సిన్ తీసుకోండి.**